ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 17-08-2025 పేజీలు : 7

# భారీ వర్షాలతో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

## భయాందోళనలో సరస్వతి నగర్ కాలనీ కాలనీవాసులు



నల్లబెల్లి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి ): మండల కేంద్రమైన నల్లబెల్లిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో కాలనీల్లో నీరు ఇళ్లలోకి చేరింది సైడ్ డ్రైనేజీలు మట్టితో నిండిపోవడంతో రోడ్లపై వరద నీరు ప్రవహించింది.ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే దారిలో అంగన్వాడి కేంద్రం ముందు నీరు నిలిచిపోయింది.సరస్వతి నగర్ కాలనీలో రాయరాకుల రమేష్ ఇంటి తోపాటు హనుమాన్ గుడి ఎదురుగా కూన సత్యం కిరాణా దుకాణంలో మోకాళ్ల లోతు నీరు చేరింది.

మిగతా 4లో...

# సాగు లక్ష్యం నెరవేరుతోంది...



వరంగల్ : అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు రాజన్న సిరిసిల్ల జిల్లా అన్నదాతల ఆశలకు ఊపిరినిస్తున్నాయి. వ్యవసాయ శాఖ వానాకాలం సీజన్ పంటల సాగు అంచనా లక్ష్యం నెరవేరుతోంది. ఇప్పటికే అంచనాకు మించి రైతులు వరి నాట్లు వేసుకున్నారు. రోహిణి కార్తెతోనే రుతుపవనాల ఆగమనంతో వానాకాలం రైతులను ముందస్తుగా మురిపించింది. ఆ తర్వాత మోస్తారుతో పాటు చిరుజల్లులే కురిశాయి. దీంతో రైతులు ఎన్నోఆశలతో వానాకాలం సాగు పనులు ప్రారంభించారు. ఆశించిన వర్షాలు లేకపోవడంతో సాగుపై తీవ్రప్రభావం పడింది. అల్పపీడిన ప్రభావంతో వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో మళ్లీ పంటలపై భరోసా పెరిగింది. వరి, పత్తి ఇతర పంటల సాగు పెరిగింది. జిల్లాలో వానాకాలంలోలో 2,43,773 ఎకరాలు వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ రూపొందించింది. సీజన్ ప్రారంభంలో కొత్త ఇబ్బంది పడ్డా ప్రస్తుతం లక్ష్యం చివరి దశకు చేరుకుంది. జిల్లాలో ఇప్పటివరకు 2,36,305 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. వరి, పత్తితో పాటు మొక్కజొన్న 3,713 ఎకరాలు, కందులు 660 ఎకరాలు, పెసర 30 ఎకరాలు, ఇతర పంటలు 77 ఎకరాల్లో సాగు చేశారు.జిల్లాలో వానాకాలం సీజన్ ప్రారంభంలో వర్షాలు లేక వరినాట్లు మందకొడిగా సాగాయి. రైతులు కూడా నారుమడులు సిద్ధం చేసుకున్న నాట్లు వేసుకోలేక ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత అల్పపీడనంతో కురిసిన వర్షాలు వరిసాగుపై ఆశలు పెంచాయి. వ్యవసాయ శాఖ అంచనాకు మించి వరిసాగు చేశారు. జిల్లాలో 1,84,860 ఎకరాల్లో వరి సాగు అంచనా ఉండగా ఇప్పటికే 1,85,560 ఎకరాలు సాగు చేశారు. వర్షాలు కురుస్తుండడంతో పంటలకు ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు.

# వరదలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



- మంత్రి సీతక్క ఓట్లు వేయించుకోవడం కాదు.. - మేడారం గ్రామాన్ని అభివృద్ధి పరచాలి
- కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పడమే తప్ప .. మేడారంలో అభివృద్ధి శూన్యం
- మేడారంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజక వర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి తెలిపారు. ఈమేరకు శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో నాగ జ్యోతి గ్రామస్తులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం బడే నాగజ్యోతి మాట్లాడు తూ..రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్నవాగు పొంగిపొర్లడం వల్ల మేడారం చుట్టుపక్కల గల పంట పొలాలు భారీగా దెబ్బతిన్నాయని,రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని,పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మేడారం దగ్గర ఉన్న జంపన్నవాగుకు కరకట్ట ఎత్తు పెంచి చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను, సమ్మక్క - సారలమ్మ గద్దెల వరకు నీళ్లు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జిల్లాలో మంత్రి సీతక్క కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని బడే నాగజ్యోతి ఎద్దేవా చేశారు. మంత్రి సీతక్క ఇక్కడి ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి ఏం అభివృద్ధి చేశారో ఈ ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య,జిల్లా నాయకుడు ఎట్టి జగదీష్,మాజీ జడ్పీ టిసీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిడం బాబురావు, మండల యూత్ అధ్యక్షుడు కోట సురేష్,గ్రామ కమిటి అధ్యక్షుడు గజ్జెల సమ్మయ్య, సీనియర్ నాయకులు,ఎండీ రఫిక్,సిద్దబోయిన నర్సింగ రావు,ఇర్ప విజయ,మాదరి కేశవరావు,వల్లేపు సారయ్య, గుర్రాల రాజిరెడ్డి,మెండు సమ్మిరెడ్డి, పాల్గొన్నారు.

## క్లాస్ మెంట్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం




**పాలకుర్తి ఆగస్టు 16/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1993,94 టెన్త్ క్లాస్ బ్యాచ్ చిన్ననాటి స్నేహితుడు చిట్యాల సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి మానవత్వ దృక్పథంతో వారి స్నేహితులు రూ. 40 వేలు ఆర్థిక సహాయం శనివారం మృతుని కుటుంబానికి అందజేసినారు. స్నేహితులు దేవగిరి రమేష్ శర్మ, వీరమనేని వెంకటేశ్వర రావు,బొగ్గారపు నాగరాజు, చారగొండ్ల శ్రీను, రాపోలు లక్ష్మణ్, మామిండ్ల సొమ్మల్లు, కమ్మగాని పరమేశ్వర్, అక్కనపల్లి ప్రవీణ్, జంపాల సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల ప్రజల అడుగు బీజేపీ వైపు

**చెన్నారావుపేట ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**



చెన్నారావుపేట మండలం పత్తి నాయక్ తండా గ్రామ 210వ బూత్ అధ్యక్షులు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ రవీందర్, బానోత్ గద్దర్(కిషన్), బానోత్ తిరుపతి,బానోత్ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన బానోత్ వినోద్,ధారావత్ గణేష్,బానోత్ వినోద్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాగోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరిక %ా%ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు%ా%ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ కీసరి సాంబరాజు ,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి భుక్య లచ్చ నాయక్ సదర్ లాల్ ,కాటి హరీష్,పడిదం హరి కృష్ణ, బానోతు నరేష్, మురహరి రంజిత్ సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాకపోకలు నిలిపివేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్య శారదా దేవి



**చెన్నారావుపేట ఆగస్టు 16( ప్రజా జ్యోతి):**నర్సంపేట నెక్కొండ రహదారి ముద్దుంపురం చెరువు మత్తడి పోస్తుండగా చెన్నారావుపేట మార్గం మధ్యలో గల లో లెవల్ బ్రిడ్జిపై వర్షం నీరు ప్రవహిస్తున్నందున ప్రజలను అటువైపు వెళ్లకుండా మండల అధికారులు సందర్శించి తగిన ఏర్పాట్లు చేయడమైనది లో లెవెల్ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న నీరును పరిశీలన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి,మరియు సీఈవో డిపిఓ ఇతర అధికారులు సందర్శించి తమ సూచనలను జారీచేయునది ఎంపీడీవో తాసిల్దార్ మరియు ఎస్ఐ మండల ప్రత్యేక అధికారి దగ్గర ఉండి ప్రజలు వెళ్లకుండా తగిన ఏర్పాట్లను చేయడమైనది.

# జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**- బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**- రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర**




**వెంకటాపురం,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శనివారం గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర హాజరై మాట్లాడుతూ..జీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణపై దుబ్బ రాజు అనుచిత వ్యాఖ్యలు చేశారని,ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘానికి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు. చర్ల మండలానికి చెందిన దుబ్బ రాజు అనేవ్యక్తి తన స్వలాభం కోసం ఆర్థికంగా ఎదగడంకోసం దిక్కుమొక్కు లేని గిరిజన అభ్యుదయ సేవ సంఘం ఏర్పాటు చేసుకున్నాడని,చర్ల మండల కేంద్రంలోని బహుళ అంతస్తుల పై ఎల్. టి. ఆర్ నోటీసులు ఇప్పిస్తూ గిరిజనేతరులతో బేరసారాలు జరుపుతున్నది నువ్వుకాదా అని సూటిగా ప్రశ్నించారు. గిరిజన సంఘ ఏర్పాటు చేసిన ఆదివాసి నాయకులపై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. సంఘం ఏర్పాటు యొక్క బైలా ఏంచెప్తుందో ఒక్కసారి తెలుసుకొని విమర్శలు చేస్తే బాగుంటుందని అన్నారు. మా రాష్ట్ర అధ్యక్షుడిని విమర్శించే స్థాయి నీకు ఉందా..? కబార్ధర్ దుబ్బ..మా అధ్యక్షుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు,దుబ్బలో కలసిపోతావు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ప్రమాదం అంచున ఎడ్జెర్ల చెరువుకట్ట

**మరిపెడ,ఆగస్టు16(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల పెద్ద చెరువు కట్ట నెర్రెలు బాయటంతో అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. శనివారం ఆర్డీవో గణేష్, ఇరిగేషన్ డీఈ తహసీల్దార్ కృష్ణ వేణి,ఇరిగేషన్ డీఈ రాజ్ కుమార్, ఏఈ శ్రీకాంత్ లు పెద్ద చెరువు వద్దకు చేరుకుని కట్టను పరిశీలించారు. గతేడాది వర్షాలకు కట్ట తెగిందని, తెగిన చోట మళ్లీ నెర్రెలు వచ్చాయన్నారు. అయితే గతంలో ఓ రోడ్ కాంట్రాక్ట్ వారు కట్టకు తాత్కాలిక మరమ్మతులు చేయగా.. మేలో రూ. 49. 50లక్షలతో పనులు మంజూరైయ్యాయని,టెండరై పనులు మొదలైన మూడు రోజులకే వర్షాలు రావటంతో పూర్తి కాలేదని తెలిపారు. చెరువులో నీరు తగ్గాకా పూర్తిస్థాయిగా కట్ట మరమ్మతులు చేస్తామని ఇరిగేషన్ డి ఈ తెలిపారు.



# హిందూవుల పండుగలకు పోలీసులు ఆంక్షలు పెట్టడం సరికాదు

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




**వరంగల్ సిటీ, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరంలో వినాయక చవితి సందర్భంగా భక్తులు ఏర్పాటు చేసే మండపాల ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా సహకరించాలని కోరుతూ భాజపా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ వరంగల్ ఏఎస్పి శుభం ప్రకాష్ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ చారిత్రాత్మక ఓరుగల్లు నగరంలో అనేక సంవత్సరాలుగా వినాయక చవితి పండుగను ప్రజలు మత సామరస్యంతో విజయవంతంగా జరుపుకుంటున్నారు. ఈ పండుగను యూత్ అసోసియేషన్లు , భక్తమండలి , కాలనీ సంఘాలు కమిటీలుగా ఏర్పడి వారి వారి ప్రాంతాలలోని ప్రధాన కూడలిలో మండపాలను ఏర్పాటు చేసి, నవరాత్రులు పూజలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కానీ అనవసరంగా పోలీసులు ఆంక్షలు విధించి భక్తులను ఇబ్బందులకు గురి చేసే చర్యలు చేపట్టకూడదని కోరారు. నగరంలో ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఎటువంటి అసౌకర్యం, ఆటంకాలు జరగకుండా తగిన వసతులు కల్పించి భక్తి భావంతో వినాయక చవితి నవరాత్రులు దిగ్విజయంగా జరుగుటకు అన్ని విధాల సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా బైరి నాగరాజు, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, జిల్లా నాయకులు పొట్టి శ్రీనివాస్ గుప్తా, ముంద్రాతి వెంకటేశ్వర్లు, కొంతం సంగీత్, సీతా నాగరాజు, వెనిశెట్టి రోహిత్, ధర్మపురి రామారావు, గబ్బేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కాంగ్రెస్ కార్యకర్తలకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందించాలి

**- జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేత**

**వరంగల్ సిటీ, ఆగస్టు 16(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వరంగల్ లీగల్ సెల్ చైర్మన్ శ్రీనివాస్ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖను కోరారు. ఈ మేరకు శనివారం వరంగల్ తూర్పు శాసనసభ్యులు, మంత్రి కొండా సురేఖను హనుమకొండలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మధుర శ్రీకృష్ణ భగవానుని ప్రతిమ బహూకరించారు. అలాగే గ్రేటర్ వరంగల్ 34డివిజన్ పరిధిలోని శివనగర్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి అధికారుల మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ఈ సందర్భంగా నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్



మహిళా నాయకులు రావుల విజయ రాంచందర్, కొర్రపాటి రాధిక, నాయకులు పట్టూరి సుధాకర్, ముత్తినేని మధువర్మ, తిరునగిరి వెంకన్న, శామంతుల శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# "తరుణి స్వచ్ఛంద సంస్థ"..ఆధ్వర్యంలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు..!

**-కృష్ణుడు-రాధ వేశాదరణలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థినీలు**


**సంగెం,ఆగస్టు16(ప్రజాజ్యోతి):** మండలంలోని రిసోర్స్ సెంటర్లో తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కృష్ణుడు రాధ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కృష్ణలీలలు,భక్తిగీతాలు,సాంప్రదాయ ఆటలు నిర్వహించగా,చిన్నారుల కళాప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా తరుణి సంస్థ మండల కోఆర్డినేటర్ రణధీర్ మాట్లాడుతూ..జన్మాష్టమి పండుగ మన సంస్కృతి,సంప్రదాయాలను గుర్తు చేస్తుందని




అన్నారు.విద్యార్థులు ఇలాంటి వేడుకల ద్వారా విలువలతో కూడిన సాంప్రదాయ జీవన విధానాన్ని ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో ఆర్డినేటర్ బైకాని భావాని,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షునిగా తాడెం సారయ్య

**పాలకుర్తి ఆగస్టు 16 / ప్రజా జ్యోతి /** బడుగు బలహీన బహుజన కులాల ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలని మండల కేంద్రంలో సంఘం నాయకులు కొండపల్లి కుమారస్వామి అధ్యక్షతన శనివారం మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులు కర్ర పెద్దన్న, అధ్యక్షులు తాడం సారయ్య, ఉపాధ్యక్షులు నాసం మధుసూదన్ రావు, కార్యదర్శి గంట యాకయ్య, ప్రచార కార్యదర్శి దిండిగాల వెంకన్న, సహాయ కార్యదర్శి పడకంటి సంపత్, కోశాధికారి సిద్ధం భాస్కర్, సలహాదారులు గుండా పిచ్చయ్య, కర్ర భాస్కర్, వీరమల్ల లలిత. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కదారి రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు పోగుల



సారంగపాణి, జక్కుల రవీందర్, సిద్ధం వాసుదేవ్, సురేందర్ నాగరాజు, కొంతం బిక్షపతి మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బడుగు బలహీన బహుజన కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తుందని, అన్ని కుల సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం కోసం ఐక్యంగా పనిచేయాలని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**- ఎర్రబెల్లి ప్రదీప్ రావు- వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం ప్రారంభం**

**వరంగల్ సిటీ, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకులో గత పాలకవర్గం హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. శనివారం ప్రదీప్ రావు ఆధ్వర్యంలో వారి బృందంతో కలిసి వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మరియు ఇతర వ్యాపారవేత్తలు, షేర్ హోల్డర్స్ ని కలిసి వారు చేసిన బ్యాంకు అభివృద్ధిపై తెలియజేసి తమ అమూల్యమైన ఓటును ప్రదీప్ రావు ప్యానల్ కు వేయాలని కోరారు. ప్రచారంలో బ్యాంకు ఎన్నికల్లో పోటీదారులు తోట జగన్నాథం, ముందాడ వేణుగోపాల్, చకిలం ఉపేందర్,



కూరపాటి చంద్రమౌళి, వద్నాల సదానందం, సత్య మోహన్, నీల మల్లేశం మరియు చాంబర్ సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పెండల శ్రీనివాస్ కు సన్మానం



**వరంగల్ సిటీ, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** నగరంలోని తిలక్ రోడ్ ఎల్బీనగర్ లో గల మన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జనం స్ఫూర్తి పత్రిక వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెండెల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు ల్యాదల్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టు శ్రీనివాస్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారని అన్నారు. పలు డివిజన్ లో సిసి రోడ్, డ్రైనేజీ, వీధి దీపాలు, శానిటేషన్, భూ కబ్జాలపై అవగాహన కలిగి వార్త రూపంలో అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తూ తన బాధ్యతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సన్మానంతో తనకు బాధ్యత పెరిగిందని ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై వార్త రూపంలో పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి అజయ్ కుమార్, కోశాధికారి బిర్రు రాజు, ఉపాధ్యక్షులు బిర్రు సంపత్, సహాయ కార్యదర్శి ఈసంపల్లి కుమారస్వామి, సహాయ కో కార్యదర్శి ఇమ్మడి రాజు, ఆర్గనైజర్ దౌడు నిఖిల్ మరియు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**- సమస్యలపై నేరుగా సంప్రదించవచ్చు, ఎలాంటి పైరవీలు అవసరం లేదు**

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**




**వరంగల్ సిటీ, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. శనివారం రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను నేరుగా స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ ప్రజలు ఏ సమస్య ఉన్న ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయవలసిన అవసరం లేదని నిర్భయంతరంగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే మా లక్ష్యం అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు భారీవర్ష సూచన కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, కార్యకర్తలను, నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకొని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# తెలంగాణ కాలనీ సమస్యలను పరిష్కరించండి

### - కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు

**వరంగల్ సిటీ, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట తెలంగాణ కాలనీలో గల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కు శనివారం కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తెలంగాణ కాలనీ రోడ్ నెంబర్ 2 ,3 లలో డ్రైనేజీ వ్యవస్థ నీరు బయటకు వెళ్లే మార్గం లేక మురుగునీరు ఇండ్లలోకి వస్తున్నాయని అన్నారు. అలాగే డ్రైనేజీలలో ఇరుక్కుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మరియు రోడ్డుకిరువైపులా పెరుగుతున్న గడ్డిని తొలగించాలని, వీధి దీపాలు ఏర్పాటుచేయాలని కోరారు. కాలనీవాసుల విజ్ఞప్తికి స్పందించిన కార్పొరేటర్ అతి త్వరలో ఇట్టి సమస్యలను



పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలనీ అభివృద్ధి కమిటీ బాధ్యులు భూక్య హరిలాల్, తాళ్లూరి లక్ష్మయ్య, రంగరాజు శ్రీనివాస్, బండి సూర్యకుమార్, బండి పద్మ, దేవులపల్లి వెంకన్న, బండోజు వెంకన్న, బండోజు స్వరూప,ఆసం విశ్వకుమార్, రావుల రంగారావు, దాసరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ మైండ్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.. కృష్ణుని వేషంలో ముద్దులొలికిన చిన్నారులు





**డోర్నకల్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)...** డోర్నకలో మండలంలో చిలుకోడు గ్రామంలో లిటిల్ మైండ్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల ఆవరణలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినిలు గోపికలుగా,విద్యార్థులు శ్రీ కృష్ణగా వేషధారణ లో రావడం జరిగింది.కృష్ణుని వేషధారణలో వున్న విద్యార్థులు ఉట్టీ కోట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ గూగుల మల్సూర్, డైరెక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ%ో%వేణు మాధవుడు లోకానికి గురువు.గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు.అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా,అసురసంహారిగా,ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే.అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు.అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది.ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు.ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు.కనుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

### భయాందోళనలో సరస్వతి నగర్ కాలనీ కాలనీవాసులు





**నల్లబెల్లి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రమైన నల్లబెల్లిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో కాలనీల్లో నీరు ఇళ్లలోకి చేరింది సైడ్ డ్రైనేజీలు మట్టితో నిండిపోవడంతో రోడ్లపై వరద నీరు ప్రవహించింది.ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే దారిలో అంగన్వాడి కేంద్రం ముందు నీరు నిలిచిపోయింది.సరస్వతి నగర్ కాలనీలో రాయరాకుల రమేష్ ఇంటి తోపాటు హనుమాన్ గుడి ఎదురుగా కూన సత్యం కిరాణా దుకాణంలో మోకాళ్ల లోతు నీరు చేరింది.అర్ధరాత్రి నీరు చేరడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. కోన సత్యం దుకాణంలో సరుకులు అన్ని నీట మునగరంతో తీవ్ర నష్టం వాటిల్లింది. పూటికతో డ్రైనేజీలు నిండడమే నీరు ఇండల్లోకి చేరిందని బాధితులు పేర్కొన్నారు .డ్రైనేజీలలో పేరుకున్న మట్టిని తక్షణమే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు.కాలనీవాసులు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మాజీఎమ్మెల్యే దుగ్యాల సేవలు అభినందనీయం

### మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

**తొర్రూరు, ఆగస్ట్ 16 ( ప్రజా జ్యోతి ):** గత చెన్నూరు నియోజక వర్గ( ప్రస్తుత పాలకుర్తి) మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేశం, సభ్యులు మిట్టకోల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినమహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో వేలకోట్ల రూపాయలు తెచ్చి తొర్రూరు, పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మహానీయుడని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు రోడ్లు,తొర్రూరులో జూనియర్ సివిల్ కోర్టు, డిగ్రీ కళాశాల,మున్సిపాలిటీ భవనం, సెంట్రల్ లైటింగ్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రైతుల కోసం సబ్ స్టేషన్ ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు. దుగ్యాల లాంటి మంచి నాయకున్ని ఈ ప్రాంత ప్రజలు కోల్పోయారని అన్నారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.సుమారు 800 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, నలుగురి రామలింగం, చిట్టిమల్ల మహేష్, వేల్పుల ఐలయ్య,అంగన్వాడీ టీచర్లు శైలజ, సుకన్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న కొడకండ్ల పోలీసులు

### పోలీసులను అభినందించిన డిసిపి రాజమహేంద్ర నాయక్

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్న వ్యక్తిని కొడకండ్ల పోలీసులు పట్టుకుని గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కొడకండ్ల ఎస్సై చింతరాజు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం కొడకండ్ల పాపన్న చౌరస్తాలో టిజి 29 – 0313 నెంబర్ గల జుపిటర్ స్కూటీ పై వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆ సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై చింత రాజు, ఏ ఎస్ఐ కే. రమేష్, కానిస్టేబుల్స్ ఎస్. రాకేష్, కే. వెంకటేష్ లు సదరు వ్యక్తిని పట్టుకొని విచారించగా సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం గుండెపురి కె.ఆర్.కె తండాకు చెందిన లకావత్ విజయ్ నల్గొండకు చెందిన వినోద్ అనే వ్యక్తి నుండి తక్కువ ధరకు గుట్కా ప్యాకెట్లను కొని, కొడకండ్ల గ్రామంలోని కిరాణా షాపులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలుసుకుని పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి విచారించారు. లకావత్ విజయ నుండి పట్టుబడిన గుట్కాలు ఆర్ఆర్ ప్యాకెట్ల విలువ 63000, అంబర్ ప్యాకెట్ల విలువ 87500, జెకె రత్న ప్యాకెట్ల విలువ 1500 మొత్తం152000 రూపాయల విలువ గల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన ఎస్ఐ చింత రాజు, ఏఎస్ఐ కత్తి రమేష్, కానిస్టేబుళ్లు ఎస్. రాకేష్, కే. వెంకటేష్ లను జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు.



# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణతరగతులను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్**

**తొర్రూరు, ఆగస్ట్ 16 ( ప్రజా జ్యోతి ):** ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల శిక్షణ తరగతులను జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి జిల్లా నాయకత్వం, శాఖ కార్యదర్శిలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, మిగతా రాష్ట్రాలలో ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో




ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా ఉన్నారు కాబట్టి మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తర్ఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్యం కావడానికి ఉపయోగించుకోవాలి వారు అన్నారు. ఆగస్టు 22 , 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, మండల నాయకులు దొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, నాగన్న, సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, సాయిమల్లు, ఉమగాని యాకయ్య, ధరావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# లెంకాలపల్లి లోలెవెల్ బ్రిడ్జిని సందర్శించిన

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



**నల్లబెల్లి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం లోని వెంకట పాలెం లెంకాలపెల్లి చెరువుల తో పాటు ములుగు మండలం మల్లంపల్లి చెరువు లు మత్తల్లు పోస్తుండడంతో నల్లబెల్లి మండలం నందిగామ రేలకుంట గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి ములుగు జిల్లా మల్లంపల్లి ఊర చెరువు నిండి మత్తడి పడుతుండడంతో నల్లబెల్లి మండలం నందిగామ-రేలకుంట సమీపంలోని లో లెవెల్ వంతెనపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ములుగు జిల్లా మహమ్మద్ గౌస్ పల్లె నుండి నందిగామ రేలకుంటలకు అదే విధంగా లెంకాలపెల్లి ,వెంకటపాలెం చెరువులు మత్తడిపోస్తుండడంతో నందిగామ రేలకుంటల నుండి నల్లబెల్లికి రాకపోకలు నిలిచిపోయాయి దీంతో రెండు వైపులా నుండి నందిగామ రేలకుంటలకు రాకపోకలు నిలిచిపోయాయి. రవాణా సదుపాయాలు లేకగ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లో లెవెల్ వంతెనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో గత ప్రభుత్వ హయాంలో లోలెవెల్ వంతెన స్థానంలో హై లెవెల్ వంతెన నిర్మాణానికి ఆరు కోట్ల రూపాయలు మంజూరు కాగా ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి . ఎప్పటిలాగే ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఇప్పటికైనా లో లెవెల్ వంతెనను తీసివేసి హై లెవెల్ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నందిగామ, రేలకుంట గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వాగుల ఉధృతితో రాకపోకలు నిలిచిపోయిన నందిగామ, రేలకుంట పరిసరాల్లో ఉన్న లెంకాలపల్లి సమీప లో లెవెల్ బ్రిడ్జిపై ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు ఉధృతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటడానికి ప్రజలు సాహసించకూడదని, ఉధృతి తగ్గేంత వరకు సంయమనం పాటించాలని, తగువిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో శిథిల భవనాల్లో ప్రజలు నివసించరాదని మండల అధికారులకు ,ప్రజలకు సూచనలు చేశారు .కలెక్టర్ సందర్శన కార్యక్రమంలో ఆర్డీఓ ఉమాదేవి.నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో రవి ,ఎస్సై గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**వాజేడు, ఆగస్టు 16, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పూజలు నిర్వహించి ఉట్టికొట్టుట వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కన్నయ్య, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నతనంలో శ్రీకృష్ణుడు అల్లరి పిడుగుల వెన్నదొంగల ఉట్టి కొట్టే విధానం చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని తెలిపిన తీరును చిన్నారులు ప్రదర్శించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చినవారికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాదవ(గొల్ల) కుల పెద్ద ములకల రాంబాబు స్వామి మాట్లాడుతూ ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు ఎన్ని అవాంతరాలు వచ్చినా కష్టసుఖాలను సమాభావంతో స్వీకరిస్తూ అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని, కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని, ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయని, ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు, సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లపుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శసారధిగా భగవాన్ శ్రీ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయమని, శ్రీ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని, కృష్ణాష్టమి పర్వదినం ప్రజల జీవితంలో ఆనందం, శాంతి నింపాలని శ్రీకృష్ణ భగవానుడిని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, మహిళలు, స్థానిక వాసులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జెండా ఎగరవేయని సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలి

**బిజెపి మండల పార్టీ డిమాండ్**

**నెక్కొండ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** వరంగల్ రూరల్ జిల్లాలోని నెక్కొండ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీసులో స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను ఎగరవేయకపోవడంపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ ప్రధాన



కార్యదర్శులు రాంపల్లి రాజగోపాల్ గద్దల సతీష్ . తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ సంస్థలు జాతీయ పండుగలను నిర్లక్ష్యం చేయడం దేశభక్తిని అవమానించడమేనని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మండల పార్టీ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన స్థానికంగా రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. బిజెపి కార్యకర్తలు ఈ విషయంపై తమ నిరసనను వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున ఇలాంటి సంఘటన జరగడం దేశభక్తి పట్ల ప్రభుత్వ సంస్థల బాధ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

# నామాల పాడు వద్ద ప్రధాన రహదారిపై నీటి ప్రవాహం

**-స్తంభించిన వాహన రాకపోకలు**

**బయ్యారం,ఆగస్టు 16. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గత రెండు రోజుల కురుస్తున్న వర్షానికి ఏజెన్సీలోని వరద నీరు ఉధృతంగా ప్రవహించి ఇల్లెందు మహబూబాబాద్ ప్రధాన రహదారి నామాలపాడు వద్ద జిల్లేడు వాగు ఉధృతంగా ప్రవహించి లో లెవెల్ బ్రిడ్జిపై నీరు ప్రవహించడంతో ఇల్లందు వెళ్లవలసిన వాహనాలు,ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్లవలసిన, వాహనాలు నామాలపాడు లో లెవెల్ బ్రిడ్జి పై నీరు అంతరాయం ఏర్పడి రాకపోకలు స్తంభించినట్లు ఎస్సై తిరుపతి, తాహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరూ కూడా నీటిలో రోడ్డు దాటే ప్రయత్నం చేయకూడదని,ఇటువైపు



రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు.ప్రయాణికులు గమనించి తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని వారు కోరారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం

**-సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి.**



**బయ్యారం,,ఆగస్టు 16. ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బయ్యారం సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతు పీఏసీఎస్ పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మరి కొంత కాలం సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

# గణపసముద్రం చెరువు కట్టను మత్తడి కింద ఉన్న బ్రిడ్జి ని పరిశీలించిన

**-ఎమ్మెల్యే జీఎస్సార్.**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 16 :** మండలం కేంద్రంలోని అంగడి స్థలాన్ని, చెరువు కట్టను, మత్తడి క్రింద ఉన్న బ్రిడ్జిని పరిశీలించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ములుగు జంగాలపల్లి నుండి పరకాల వైపుకు వచ్చే లారీలు అధిక లోడ్ తో రావడం వలన బ్రిడ్జి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. లారీలను దారి మళ్లించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లద్దనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెరువు కట్ట ముందు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు చెప్పారు. ప్రజలు విద్యుత్ పోల్ లకు దూరంగా ఉండాలని , అన్నీ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి చేయూత



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 16:** గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి ఆర్థిక చేయూతనందించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1964 -71 మధ్య గణపురం పాఠశాలలో విద్యను అభ్యసించిన నల్లు సూర్యప్రకాశ్ రెడ్డి( విశ్రాంత బ్యాంకు ఉద్యోగి) 2024బి25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానాన్ని పొందిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 12 వేల నగదును వారి తల్లిదండ్రులైన తల్లిదండ్రులు నల్లు నరసింహా రెడ్డి, యశోదాదేవి ల జ్ఞాపకార్థం బహుమతిగా అందజేశారు. నగదు బహుమతి అంజలి అనూక్ విద్యార్థులు పొందారు. ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తానని ఆయన ఆయనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ బోనాల రాజమొగిలి తంగళ్లపల్లి బ్రహ్మచారి ఓరుగంటి కృష్ణ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంపూర్తి కెనాల్ పనులతో..నీట మునుగుతున్న పాంబండ తండ



**మరిపెడ,ఆగస్టు16(ప్రజాజ్యోతి):** అసంపూర్తి కెనాల్ పనులతోతొమ్మిదేళ్లుగా ప్రతి వానా కాలంలో ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్నామని,వెంటనే సమస్యను పరిష్కరించకపోతే రోడ్డుపై ధర్నా చేపడతామని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పాంబండ తండావాసులు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో వారి ఆవేదన వెల్లడించారు. పదేళ్ల క్రితం రైతులకు సాగునీరు అందించేందుకు ఎస్సారెస్పీ సబ్ కెనాల్ నిర్మాణం తలపెట్టారు. ఈ కెనాల్ మరలా లేకుంట నుంచి తాళ్లవుకలు పాలేరు వాగులోకి కనెక్టింగ్ చేయాల్సి ఉంది. అయితే పాంబండ తండా శివారులో ఓ రైతు కు తనకు నష్టపరిహారం ఇవ్వకుండా తన భూమి నుంచి కాలువతీయడానికిఅంగీకరించలేదు. దీంతో ఇరిగేషన్ అధికారులు మాట్లాడి కాంట్రాక్టర్ నుంచి పరిహారం ఇస్తామన్నా అంత చిన్న మొత్తానికి ఇవ్వనని రైతు తిరస్కరించినట్లు ఇరిగేషన్ అధికారి తెలిపారు. దీంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోగా ప్రతి ఏటా కాల్వ నిండి నీరు తండాలో నుంచి అవతలి పొలాల్లోకి చేరుతుంది. ఫలితంగా తండాలోని సుమారు 8 ఇండ్లు వరదలో మునుగుతుండగా, 10 ఎకరాల మేర పంట నీట మునుతుందని,మంచి నీటి బావి సైతం కలుషితమై తండాకు తాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. అనంతరం సదరు రైతును తండా వాసులు సంప్రదించినా స్పందించడం లేదని,నేటికీ సమస్య అలాగే ఉందని తండావాసులు తెలుపుతున్నారు. విషయం ఎన్ని సార్లు అధికారుల విన్నవించినా వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి సదరు రైతును ఒప్పించి కాలువ పూర్తి చేయాలని,లేని పక్షంలో తండా మొత్తం మూకుమ్మడిగా ధర్నా చేయడానికి సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భూక్య రవి, మాలోతు బాబు,మాలోతు జాంలా,ఇస్లావత్ మంగూ,భూక్య చిన్నా,మాలోతు రవి,భూక్య సూక్య, భూక్య కిషన్,భూక్య సోమ్లా,భూక్య కీనా తదితరులున్నారు.

# నల్లబెల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నల్లబెల్లి ఆగస్టు 16( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కందుల కుమారస్వామి నేతృత్వంలో బాలబాలికలు కృష్ణుడు, గోపికల వేషధారణలో సాంప్రదాయ వాతావరణాన్ని అలరించారు. ఉట్లు పగలగొట్టడం, పాటలు, ఆటలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు పిల్లల్లో సాంప్రదాయాలు, సంస్కృతులపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు ఈ వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మార్త మార్కండేయ, ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కుటుంబా లను పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి ఆగస్టు16/ ప్రజా జ్యోతి /** మండలంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బొమ్మెర గ్రామానికి చెందిన జిట్టబోయిన శ్రీనివాస్ తల్లి సోమక్క, శాతాపురం దుబ్బ తండ సురేష్ తండ్రి సక్రు నాయక్ ల కుటుంబాల ఇంటికి వెళ్లి శనివారం పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, రాంబాబు, కారు పోతుల వేణు, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో మత్తడి దుంకుతున్న ఎర్ర చెరువు.

**నల్లబెల్లి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం రుద్రగూడెం ఎర్ర చెరువు పూర్తిగా నిండి మత్తడి పైగా నీరు పరవళ్ళు తొక్కుతోందిఈ సీజన్లో ఇప్పటికే మూడోసారి చెరువు నిండటం విశేషంగా మారింది చెరువులో నీరు పొంగిపొర్లడంతో పరిసర ప్రాంతాల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు పంటల సాగుకు చెరువు నీరు అందుబాటులో ఉండటంతో రైతులు ఉత్సాహంగా ఉన్నారు వరుసగా చెరువు నిండటం రాబోయే పంటలపై ఆశలు నింపిందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## చదువుకు సాయం చేయండి

**ఢిల్లీ వర్సిటీలో సీటు సాధించిన**

**ఫీజు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు భూక్యా వంశీ**

**ఆదుకోవాలని తల్లి వేడుకోలు**

**పాలకుర్తి ఆగస్టు 16/ ప్రజా జ్యోతి /** ఢిల్లీ యూనివర్సిటీలో సీటు సాధించిన వంశి ఫీజు కట్టలేక ఓ తల్లి బాధపడు తుంది చివరి తేదీ దగ్గర పడుతుందని ఏం చేయాలో అర్థం కాక శనివారం దాతలను వేడుకుంటుంది. జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండాకు చెందిన భూక్య మాజికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు,20 సంవత్సరాల క్రితం మతిస్థిమితం లేని భర్తతో వేధింపులు భరించలేక కూలి పనులు ఇండ్లల్లో, హోటల్లో పనిచేస్తూ ఇద్దరు కూతుర్లను డిగ్రీ వరకు చదివించి పెళ్లి చేసింది. చివరివాడైన కొడుకు వంశీని ఇంటర్ వరకు చదివించింది. ఇటీవలే ఆలిండియా ప్రవేశ పరీక్ష రాసి ఢిల్లీ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులో సీటు సాధించాడు. అడ్మిషన్, హాస్టల్ ఫీజు లక్ష రూపాయలకు పైగా ఉండటంతో అంత డబ్బు కట్టలేక వంశీ ఇబ్బంది పడుతున్నాడు. తన కొడుకు చదువుకు సహకరించాలని తల్లి మాజీ దాతలను వేడుకుంటోంది. దాతలు సహకరించి పేద విద్యార్థిని ఆదుకోవాలని 7674852691 ( భూక్య కళ్యాణి) నెంబర్ కి ఫోన్ పే చేసి తన కొడుకు పై చదువులకు సహాయం చేయాలని పేద తల్లి మాజి.



## భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

**నర్సంపేట డివిజన్లో పలు గ్రామాల్లో లో లెవల్ కాజ్ వేల పరిశీలించిన కలెక్టర్.**

**నర్సంపేట/16ఆగస్టు/ప్రజాజ్యోతి:**వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్ ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహాదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. **ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.** వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో లెవెల్ కాజ్వేలపై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు.ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,ఆర్డిఓ ఉమారాణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఇర్ప లక్ష్మిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

**- ఏ.ఎన్.ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ ఆరోపణ**

**- పాలకుల నిర్లక్ష్యానికి ఇంకెంత మంది బలి కావాలి**

**- చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించని ఎమ్మెల్యే**

**- వేలకోట్ల గిరిజన ఉప ప్రణాళిక నిధులు ఏమవుతున్నాయి - లక్ష్మి పురం గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- బ్రిడ్జి లేక పోవడం కారణంగానే ఆదివాసీ మహిళ మృతి - పది లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్**



**వెంకటాపురం ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** ఇర్ప లక్ష్మిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ ఆరోపించారు.లక్ష్మిపురం నుండి మొట్ల గూడెం,రాచపల్లి,వెంకటాపురం వెళ్లే దారిలో వాగు ఉందని,ఈ వాగుపై బ్రిడ్జి కట్టక పోవడం వల్ల వాగుదాటే క్రమంలో ఆదివాసీలు వరదలో కొట్టుకు పోయి చనిపోతున్నారని తెలిపారు.శనివారం ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ లక్ష్మి పురం గ్రామాన్ని సందర్శించి చనిపోయిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ఆదివాసీలతో మాట్లాడుతూ..ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇర్ప లక్ష్మి చనిపోయిందని అన్నారు.పాలకుల నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది ఆదివాసీలు బలి కావాల్సివస్తుందోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.విధి నిర్వహణలోనే వాగు దాటుతూ ఉండగా లక్ష్మి చనిపోయినందున ఆమె కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు.లక్ష్మి చనిపోయి నాలుగు రోజులైనా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,ఐటీడీఏ పి.ఓ మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలవక పోవడం సిగ్గు చేటని అన్నారు.ఆదివాసీల చావులు వీధి కుక్కల చావుల కంటే హీనంగా ఉన్నాయని మండిపడ్డారు.ఆదివాసీలు వాగులు దాటుతూ చనిపోవడం ప్రజా పాలనా లక్ష్యమా..అని ప్రశ్నించారు.వెంకటాపురం మండలానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మిపురం ఆదివాసీ గూడెం ఏరకంగాను అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు.ఇర్ప లక్ష్మి ఆశావర్కర్ గా పని చేస్తోందని అన్నారు.బుధవారం ఆమె తన విధులు నిర్వర్తించు కోని ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామానికి అనుకోని ఉన్న పాలెంవాగు దాటుతూ అదుపుతప్పి నీళ్లలో పడి వరద ప్రవాహానికి కొట్టుకు పోయి చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలుపు తున్నారని ఆయన అన్నారు.కొంతమంది అధికారులు లక్ష్మి మరణాన్ని వక్రీకరిస్తూన్నట్టు ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.లక్ష్మి పురం గ్రామం చుట్టూ వాగులు ఉన్నాయని,రోడ్డు మార్గం కూడా సరిగా లేదని అన్నారు.వర్షాకాలం వస్తే బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నామని ఆదివాసీలు తమ గోడు చెప్పు కుంటున్నారని అన్నారు.ఈ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేదన్నారు.ఆదివాసీ బిడ్డలను దశాబ్దాలుగా విద్యకు దూరం చేస్తూ ఉన్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు.ఏటూరునాగారం ఐటీడీఏ అధికారులు ఆదివాసీల సమస్యలను గుర్తించడంలో అలసత్వం వహిస్తూన్నారని అన్నారు.ఆదివాసీ గూడెలకు విద్య,వైద్యం,త్రాగునీరు,సాగు నీరు వంటి మౌలిక వసతులు కల్పించడంలో గిరిజనాభివృద్ధి సంస్థ విఫలం అవుతోందని విమర్శించారు.కోట్ల రూపాయల జీతాలు ప్రతి నెల చెల్లిస్తూ..ప్రాజెక్ట్ అధికారిగా ఐఏఎస్ లను పెట్టినా ప్రయోజనం శూన్యం అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు గిరిజనాభివృద్ధి శాఖా మంత్రిని కేటాయించక పోవడం సిగ్గుచేటన్నారు.ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలు గిరిజన సబ్ ప్లాన్ నిధులు కేటాయించినట్టు ఆయన పేర్కొన్నారు.కేటాయింపులు తప్ప ఖర్చు పెట్టేది శూన్యం అన్నారు.స్వతంత్రంవచ్చి 79 ఏళ్ళు గడుస్తున్న ఆదివాసీ గూడెల్లో అభివృద్ధి జాడ దొరకడం అసాధ్యం అన్నారు.ప్రభుత్వానికి ఆదివాసీలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.ఏళ్ల తరబడి లక్ష్మిపురం గ్రామ ఆదివాసీ బిడ్డలు విద్యకు దూరం అవ్వడానికి కారణం ప్రభుత్వం,ఐటీడీఏ అధికారులే కారణం అన్నారు.ప్రజా పాలన..బంగారు తెలంగాణ..అభివృద్ధి చెందుతోంది ఇండియాఅని పాలకులు ఇచ్చే నినాదాలు ఈ దేశ ములవాసులు అయిన ఆదివాసీలకు వర్తించవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంతి శంకర్,రాజేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**నల్లబెల్లి ఆగస్టు 16( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండల కేంద్రమైన మహాత్మా గాంధీ వీధిలో కృష్ణాష్టమి వేడుకలను హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పిల్లలు సంస్కృతి సాంప్రదాయాల మీద అవగాహన పెరిగే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న హరిత యూత్ అసోసియేషన్ సభ్యులకు ప్రజలు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజారాం. గ్రామ పెద్దలు శ్రీనివాస్. రాంబాబు క్యాతం శ్రీను. యూత్ క్లబ్ నిర్వాహకులు వైనాల మధు. పిట్టల ప్రవీణ్. మేడపల్లి రాజు గౌడ్. లక్ష్మణ్ గౌడ్, ముత్యాల కుమార్. రామిని నాగరాజు. కర్ణకంటి నవీన్. తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.